

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 23 మార్చి 2025 పేజీలు 12


## నీటి పొదుపుతోనే...

# భవిష్యత్తు!



- జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దిన వేడుకలు
- వెంగళరావ్ నగర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ బాలికల పాలి టెక్నిక్ కాలేజీలో కార్యక్రమం
- జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి
- ప్రతి వాననీటి బొట్టును ఒడిసిపట్టి, భవిష్యత్తు తరాలకు అందించాలని సందేశం
- అవసరాలకు మించి జలవనరులను వినియోగించడం వల్లే దుస్థితి అన్న ఎండీ
- నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు బాగుంటుందని వ్యాఖ్య

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రపంచంలో జీవకోటికి ఆక్సిజన్ తర్వాత అంతటి విలువైంది నీరు మాత్రమే అని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. ఆక్సిన్ లేకపోతే ఒక నిమిషం కంటే ఎక్కువ సేపు బతకలేమని, అదే నీరు లేకపోతే ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమని చెప్పారు. నీరు అనేది విలాసవంతమైనది (లగ్జరీ) కాదని.. అది అత్యవసరమైనది (నెస్సెసిటీ) అని చెప్పారు. మిగతా 2లో





## అధికారుల నిర్వాకంతో

# రోడ్డున పడ్డ కుటుంబం

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మున్సిపల్ అధికారుల నిర్వాకం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసింది. పూర్తిస్థాయి స్థల పరిశీలన చేయకుండా ఇచ్చిన అనుమతులు మరొకరి ప్లాట్ కబ్జాకు అధికారిక ఉత్తర్వులు ఇచ్చినట్లు అయింది. మంది మార్బలంతో దర్జాగా కబ్జా చేస్తున్న ఏమి చేయలేని ఆ అసహాయులు ఒకపక్క పోలీస్ స్టేషన్ చుట్టూ మరోపక్క మున్సిపల్ అధికారుల చుట్టూ తమకు న్యాయం చేయండి అంటూ



మిగతా 2లో

## బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా

# వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

### ఘనంగా సన్మానించిన శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు,కార్యకర్తలు.

### నియోజవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులూ ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్ణయాలను, పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలను, నిర్వర్తించవలసిన విధివిధానాలను అనుసరించడానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంలో శేరిలింగంపల్లి నియోజక వర్గానికి నూతనంగా రాష్ట్ర పార్టీ శ్రీనివాస్ రెడ్డి ని నియమి తులైన సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షు లకు అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ సీనియర్ నాయకులు అశోక్ మిగతా 2లో

# బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి :**కురుమ, రవీంద్రరావు, భాస్కర్, రెడ్డి,కె .నరేష్,రామరాజు ,బుచ్చిరెడ్డి ,కేశవులు, వసంత్ యాదవ్ ,నాగుల్ గౌడ్ ,నరేందర్ రెడ్డి ,నర్సింగ్ యాదవ్ ,చారి,ఎల్లేష్, రాధాకృష్ణ యాదవ్, సీతారామరాజు, వినయ, వరలక్ష్మి ,పద్మ , డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిచయ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ సమక్షంలో శనివారం మసీద్ బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావం, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా అందరికీ పదవులు లభిస్తాయని అదేవిధంగా పార్టీ సంస్థగతంగా అభివృద్ధి చెంది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించవచ్చునని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ కచ్చితంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరి సహకారంతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యమని దీనికిగాను నాయకులు ,కార్యకర్తలు ఏక అభిప్రాయంతో పనిచేసి రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలువుకు మనమంతా కలిసి పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలి అంటే సంస్థగతంగా పార్టీ అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్ల లో భారతీయ జనతా పార్టీ గెలువుకు కృషి చేయాలని ఇప్పటినుంచే ఎవరైతే కార్పొరేటర్స్ గా పోటీ చేయాలనుకున్నవారు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని 6 గ్యారంటీలను, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, మహిళలకు, యువతకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ అజాక్షేత్రంలో నిమగ్నం కావాలని నాయకులకు ,కార్యకర్తలకు సూచిస్తూ శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మహిళా మోర్చా, యువ మోర్చా ,ఎస్సి మోర్చా, ఎస్టీ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్వాకంతో రోడ్డున పడ్డ కుటుంబం

**మొదటి పేజీ తరువాయి :**ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఈ కబ్జా బాగోతం మరెక్కడో కాదు గాజులరామారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వృద్ధి ఎన్ క్లేవ్ కాలనీలో జరిగింది. ఈ కాలనీలోని 172 నుండి 175 సర్వే నెంబర్లలో జ్యోతి శ్యాంసుందర్ లకు 300 గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలం గత పది సంవత్సరాల క్రితమే శ్యాంసుందర్ వాళ్ళ తండ్రి కొనుగోలు చేయగా తదనంతరం వారసత్వంగా జ్యోతి శ్యామ్ సుందర్ లకు ఈ స్థలం సంక్రమించింది. అయితే ఇన్నాళ్లుగా స్థలం ఖాళీగా ఉండటంతో దాదావు కిలోమీటర్ కు పైగా దూరంగా ఉన్న 146 సర్వేనెంబర్ లో 200 గజాల స్థలం డాక్యుమెంటు కలిగిన ఒక వ్యక్తి ఈ ఖాళీ స్థలంపై కన్నేసి దానిని కబ్జా చేయడానికి పకడ్బందీగా స్కెచ్ వేశాడు. మున్సిపల్ అధికారులను సైతం మాయ చేసి 146 సర్వే నెంబర్ పైనే మోజీ రామ్ అనే వ్యక్తి భవన నిర్మాణానికి అనుమతులు పొందాడు. దీంతో సదరు వ్యక్తి ప్రస్తుతం 172 సర్వే నెంబర్ లో నిర్మాణం చేపట్టడానికి శ్రీకారం చుట్టాడు. ఈ విషయం తెలుసుకున్న అసలు ప్లాట్ ఓనర్లు మున్సిపల్ అధికారుల దగ్గరికి వెళ్లి తమ గోడను వెళ్ళబోసుకున్నారు. స్థల పరిశీలన చేయకుండా అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. వెంటనే అనుమతులు రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అయినప్పటికీ సదరు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులను సైతం ఆశ్రయించారు. మండల రెవెన్యూ అధికారులు ఇచ్చిన సర్వే రిపోర్ట్ ను చూపించి అట్టి స్థలం తమదేనని మోజీ రామ్ అనే వ్యక్తి కొంతమంది గుండాలను పెట్టి దర్జాగా తమ ప్లాటును కబ్జా చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా పోలీసులు వెళ్లి ఒకటి రెండు సందర్భాలు పని ఆపినప్పటికీ తిరిగి వాళ్ళు వెళ్ళగానే పనులు చేస్తూ పోలీసులను సైతం బేఖాతర్ చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. ఇటు మునిసిపల్ అధికారులు, పోలీస్ అధికారులు కల్పించుకొని తమకు న్యాయం చేయాలని భాదితులు కోరుతున్నారు.

# ప్రజా పాలన కాదు కాంగ్రెస్ ప్రభుత్వానిది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలనే

## సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా పాలన కాదు కాంగ్రెస్ ప్రభుత్వానిది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలనే అని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ధర్నా చేపట్టేందుకు సిద్ధమైన వారిని పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదని సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ ఆరోపించారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏ టి యు సి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో శనివారం ఉదయం జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న వారిని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా రెస్ట్ అయినటువంటి సిపిఐ ఏఐటీయూసీ నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు. వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నేత అరవింద్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ మాజీ ఎంపీ, అంజన్ కుమార్ యాదవ్ తనయుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని తన కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిష్ కుమార్, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లలిత్ యాదవ్, ముషీరాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నరేందర్ యాదవులు ఆయనను శాలువతో సత్కరించి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేత అనిష్ కుమార్ మాట్లాడుతూ... అరవింద్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు. కాంగ్రెస్ కు ప్రధాన విభాగమైన యూత్ కాంగ్రెస్ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. యూత్ కాంగ్రెస్ నేతలం ఐక్యతతో పనిచేసి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకునేలా కృషి చేస్తామని అన్నారు.

# నీటి పొదుపుతోనే... భవిష్యత్తు!

**మొదటి పేజీ తరువాయి :** అందుకు ఇంతటి ప్రాముఖ్యమైన నీటిని వృథా చేయకూడదని వివరించారు. జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వెంగళ్ రావు నగర్ లోని దుర్గాబాయ్ దేశ్ ముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. కోటీ 30 లక్షలు కలిగిన హైదరాబాద్ కు రోజూ తాగునీరు సరఫరా చేయడం పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు. పెద్ద పంపులు, భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో తగినంత స్థాయిలో భూగర్భ జలాలు లేకపోవడం వల్లే, 150 కిలో మీటర్ల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడ భూగర్భ జలాలు సరిపడా ఉంటే అంత శ్రమ పడే అవసరం లేదని చెప్పారు. నగరంలో తాగునీటికి ఇంత డిమాండ్ ఏర్పడడానికి కారణం.. అవసరానికి మించి నీటిని వినియోగించడమే అన్నారు. 13 లక్షల కనెక్షన్లలో కేవలం 42 వేల గృహాలే ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. అందులో 500 మంది.. 75 రోజుల్లో 31 వేల ట్యాంకర్లు బుక్ చేసినట్లు చెప్పారు. 22 వేల మంది 90 శాతం ట్యాంకర్లను అంటే.. 2.84 లక్షల ట్యాంకర్లను బుక్ చేస్తున్నారన్నారు. దీంతో వారి గృహాల్లో సర్వే చేస్తే, ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించామన్నారు. అదే వారి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు ఉంటే ఈ దుస్థితి రాకపోయేదన్నారు. వారందరికీ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేశామని చెప్పారు. భూగోళంలోని నాలుగు వంతుల్లో మూడు వంతులు తాగడానికి పనికి రాదని, మిగిలిన ఒక వంతు మాత్రమే ప్రపంచ జనాభా తాగునీటికి వాడుకోవాలి అంటే.. దాని విలువ ఎంతో అర్థం చేసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకుంటేనే.. భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. తాగునీటి ప్రాముఖ్యాన్ని గుర్తించి వాన నీటిని ఒడిసి పట్టి సహజ వనరుల్ని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**★10 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు★**

జల సంరక్షణ, నీటి పొదుపు అంశాలపై నేటి నుంచి 10 రోజుల పాటు జలమండలి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన ప్రచార రథాన్ని ఎండీ అశోక్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బోర్డు పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించనున్నారు. ఈ రోజే ఆయా డివిజన్లలో అవగాహన కార్యక్రమాల్ని ప్రారంభించారు. తర్వాత నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విజేతలకు ఎండీ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్, ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, గాంధీగ్యాన్ ప్రతిష్ఠాణ్ (ఎన్జీవో) ఛైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు

## - బాబా ఫసియుద్దీన్

## వెంటనే స్పందించిన వాటర్ వర్క్స్ ఎండికి కృతజ్ఞతలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. త్రాగు నీటి సరఫరాపై డివిజన్ ప్రజలచే వస్తున్న ఫిర్యాదులపై స్పందించిన బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బాబా ఫసియుద్దీన్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి సైట్ 3లో గల రిజర్వాయర్‌ను కొద్ది రోజుల క్రితం సందర్శించి రంజాన్ మాసం ఉపవాస దీక్షలను పురస్కరించుకొని ప్రజలకు ఎలాంటి నీటి కష్టాలు ఉండకుండా చూడాలని వాటర్ వర్క్స్ శాఖ ఎండికి ఫోన్ ద్వార విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్న విషయం తెలుసుకొని బాబా ఫసియుద్దీన్ శుక్రవారం రిజర్వాయర్‌ను పరిశీలించి ఉన్న నీటి నిల్వ , ఇన్‌ఫ్లో , ఔట్ ఫ్లో వివరాలపై అధికారుల వద్ద వాకబు చేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ నీటి సమస్యకు పరిష్కారం కోరుతూ చేసిన విజ్ఞప్తిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ఎండీ అశోక్ రెడ్డికి సంబంధిత శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి శాఖ సీజీఎం ప్రభు, జనరల్ మేనేజర్ హరి శంకర్, మేనేజర్లు రాజేందర్, జయప్రకాష్ , పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

**ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి**





నిజాంపేట్ మేజర్ న్యూస్ : లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను కనులారా తిలకించేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నేడు అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆర్య వైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని మాజీ డిప్యూటీ మేయర్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు. శనివారం ఆర్య వైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నేడు నిజాంపేట్ లో సప్తపది గార్డెన్స్ లో ఆర్య వైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి వైశ్య సంఘం, ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత, సభ్యులు సౌమ్య, మౌనిక, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవముకు ముఖ్య అతిథిగా రావాలని ఆలయ కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ ను ఆహ్వానిస్తూ పత్రికను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 06-04-2025 ఆదివారం రోజు బాచుపల్లి ఓపెన్ గ్రౌండ్, సూర్య గ్లోబల్ స్కూల్, కౌసల్య కాలనీలో బాచుపల్లి కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించడం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.శివ ప్రసాద్, ట్రెజరర్ కె. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో 25 సౌర విద్యుత్ వ్యవస్థ ప్రారంభం

**టెక్ ఇండియా స్పాన్సర్ చేసిన మూడు నెలల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన 55 మంది డేటా సైన్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నగరంలోని కోటిలోని వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం (గతంలో మహిళల విశ్వవిద్యాలయ కళాశాల) తన క్యాంపస్‌లో 25 సౌర విద్యుత్ వ్యవస్థ సంస్థాపనను ఏర్పాటు చేసి ప్రారంభించింది. ఇది స్థిరత్వం, పునరుత్పాదక ఇంధన స్వీకరణ వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఇది డేటా సైన్స్, స్వల్పకాలిక కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందించింది. ఈ రెండు కార్యక్రమాలకు టెక్ ఇండియా మద్దతు ఇచ్చింది. ఈ చొరవ పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు. సౌరశక్తి, దాని కార్యకలాపాలు, స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో దాని విస్తృత ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు నగరంలో అమలు చేసే సంస్థ యునైటెడ్ వే ఈరోజు విడుదల చేసిన ప్రెస్ నోట్ పేర్కొంది. డేటా సైన్స్‌లో మూడు నెలల ఇంటెన్సివ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 55 మంది మహిళా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి. పాఠ్యాంశాల్లో పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్‌పై మాడ్యూల్స్ ఉన్నాయి. ఇవి ఆధునిక శ్రామిక శక్తికి అవసరమైన సాంకేతిక



నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేస్తాయి. ఈ పరివర్తనాత్మక చొరవను స్పాన్సర్ చేసినందుకు టెక్ ఇండియాకు, ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వారి అమూల్యమైన మద్దతు కోసం యునైటెడ్ వే హైదరాబాద్ విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రయత్నాలు క్యాంపస్‌లో స్థిరత్వాన్ని పెంపొందించేటప్పుడు అత్యాధునిక జ్ఞానంతో విద్యార్థులను శక్తివంతం చేయాలనే నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

# పేదల వైద్య సేవలకు సహకారం -ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. పార్సీగుట్ట కు కమ్మగాని అనసూయకు మోకాలి శస్త్ర చికిత్స చెందిన రూ. 75 వేల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధుల మంజూరు పత్రాన్ని (ఎల్.ఓ.సి) లను పద్మారావు గౌడ్ శనివారం సీతాఫలమండి లోని తమ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిజాంపేట్ కె ఎస్ ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలను కలిసారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6వ తారీకు కౌసల్య కాలనీలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డిలను ఘనంగా శాలువాతో సత్కరించి, అహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వెంకట్ రెడ్డి, రంజిత్, నవీన్, చైతన్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథులుగా సీఎన్.రెడ్డి, చిన్న శ్రీశైలం యాదవ్**



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. నవజవానే మొహల్లా రహ్మత్‌నగర్ వారు స్థానికంగా ఉన్న మజ్జీద్ ఏ బిలాల్ మజ్జీద్ వద్ద శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, సంఘసేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ ముఖ్యఅతిథిలుగా విచ్చేసి మగ్రీబ్ నమాజ్ అనంతరం కమిటీ సభ్యులు, మత పెద్దలతో కలిసి ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహికులు ఆహుతులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్జీద్ కమిటీ సభ్యులు సయ్యద్ అజీజ్ హుస్సేన్, యండీ మొసీన్, ఇమ్రాన్, సర్వర్, అబ్రార్, సోను, షోయబ్, పెద్ద సంఖ్యలో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు విదిగా తమ నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మానవ శరీరంలో నోటి ఆరోగ్యం ముఖ్యపాత్ర పోషిస్తుందని ప్రముక దంత వైద్యుడు రాకేష్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ, పిజి కళాశాలలో మైక్రోబయాలజీ శాఖ హెడ్, అద్యాపకురాలు కళాజ్యోతి ఆద్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్బంగా విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కోఠిలోని ప్రముఖ దంత వైద్యులు రాకేష్ కుమార్ హాజరూ విద్యార్థులకు నోటి ఆరోగ్యంపై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఇందులో బాగంగా దంత వైద్యులు నోటి వ్యాదులు, అసాదార నతలకు ఎలా చికిత్సలు నిర్వహిస్తారో పలు విషయాలను వెల్లడించారు.

**PUBLIC NOTICE**

In the public here in general that my client smt. Gopu ARUNA DEVI D/0 G.Chokka rao and R/O H.no 2-2-10 surabhi heavens apartments D.D colony 0.U Road Hyderabad 500007 After the marriage under the surname of the husband namely K.Aruna devi .W/0 K.P.N.Tagore as per customary of the family my client's name was recorded in the documents on her name i.e Gopu Aruna devi D/0 G.Chokka rao and K.Aruna devi W/O K.P.N.Tagore R/O H-no 2-2-10 surabhi heavens apartments D.D colony O.U Road Hyderabad 500007 therefore my client and general public and offices as treated before marriage and after marriage one and the same

Hence Public notice

K.BUCHI BABU
Advocate
205, Mehtab Aracade, Opp: Ganesh Temple, Tarnaka, Secunderabad
Cell: 9246373807

# ప్రజా వ్యతరేక పోస్టల్ యాక్ట్‌ను రద్దు చేయాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పోస్టల్ శాఖను ప్రైవేటీకరించి ప్రైవేట్ కొరియర్ సర్వీసులను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా వ్యతరేక పోస్టల్ యాక్ట్ ను రద్దు చేయాలనీ పోస్టల్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో శనివారం పోస్టల్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక కాన్ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పి. సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. పోస్టల్ సర్వీసెస్ బిల్లు వల్ల తపాలా రంగంలో పనిచేస్తున్న సుమారు నాలుగున్నర లక్షలమంది ఉద్యోగుల ప్రాథమిక హక్కులు నిర్వీర్యం అవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు. ఉద్యోగులను సామూహికంగా తొలగించడమో లేదా విఆర్ఎస్ తో బలవంతంగా పంపడానికి ఈ బిల్లు వీలుకల్పిస్తుందని అయన తెలిపారు. అంతేకాకుండా మూడు లక్షలమంది గ్రామీణ్ సేవక్ ల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందన్నారు. పోస్టల్ ఉద్యోగ కార్మిక సంఘాలతోగాని, పార్లమెంట్ లో ఎలాటి చేర్చలు లేకుండా ఈ చట్ట తీసుకరావడం దుర్మార్గమన్నారు. తక్షణమే పోస్టల్ యాక్ట్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ పోస్టల్ ఉద్యోగులు సంఘటితంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాలని పి. సురేష్ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ వి.ఎస్.బోస్, అఖిల భారత పోస్టల్ ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. జలాలుద్దీన్, పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులూ బి. నరసింహులు, ఏం. కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ ఐదు లక్షల ఆర్థిక సహాయం

## అందచేసిన మైనంపల్లి హన్మంత రావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యుద్ఘాతానికి గురైన మృాఎతుని కుటుంబానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రూ 5 లక్షల ఎక్స్ గ్రేషియోను అందచేశారు. వివరాలిలా ఉన్నాయి. మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడకు చెందిన వంశీ కృాఎష్ణ గతంలో వినాయక నిమజ్జన ఊరేగింపు సందర్భంగా విద్యుత్ తీగలను సవరిస్తుండ గా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి అక్కడి కక్కడే మృాఎతి చెందారు. ఆ సమయంలో మృాఎతుని కుటుంబాన్ని పరామర్శించిన అప్పటి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ప్రభుత్వం తరువున ఎక్స్ గ్రేషియోను ఇప్పి స్తానని మాట ఇచ్చారు. ట్రాన్స్ కో వారి సహకారంతో రూ 5 లక్షలు మంజూరు కాగా, సంబంధిత చెక్ ను మృా ఎతుని భార్య స్రవంతికి శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మం తరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షు డు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, కాంగ్రెస్ నాయకు లు వెంకటేష్, షకీల్,



వెంకన్న, మొగల్ కాలనీ అధ్యక్షు లు శివాజీ, గ్రీన్ హిల్స్ కాలనీ అధ్య క్షుడు దశద రెడ్డి, రాజిరెడ్డి, అజయ్ తదితరు లు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జంక్షన్ వద్ద ల్యాండ్‌మార్క్ కోసం భూమి పూజ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన ప్రతిష్ఠాత్మకమైన కూకట్‌పల్లి జంక్షన్ వద్ద తమ ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ల్యాండ్‌మార్క్ కోసం భూమి పూజ కార్యక్రమంను నిర్వహించింది. నిర్మాణ కార్యకలాపాల శుభారంభాన్ని సూచించే సాంప్రదాయ కార్యక్రమం అయిన ఈ వేడుకకు ప్రాజెక్ట్ యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ కీలకమైన వాటాదారులు, కంపెనీ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. సెప్టెంబర్ 2024లో ఆవిష్కరించబడిన ల్యాండ్‌మార్క్ అద్భుతమైన మార్కెట్ స్పందనను అందుకుంది. ఆవిష్కరించిన మొదటి రోజే రూ. 500 కోట్లకు పైగా అమ్మకాలను సాధించింది. ఈ అద్భుతమైన విజయం ఆధునిక పట్టణ జీవనశైలికి అనుగుణంగా ఆలోచనాత్మకంగా రూపొందించబడిన నివాస స్థలాలకు పెరుగుతున్న డిమాండ్‌ను వెల్లడిస్తుంది.ల్యాండ్‌మార్క్ 6.6 ఎకరాలలో విస్తరించి ఉంటుంది. విశాలమైన 3, 3.5, 4 అపార్ట్‌మెంట్‌లను అందిస్తుంది. ప్రతి ఒక్కటి నివాసితులకు శైలి, సౌకర్యం, ఆధునిక సౌకర్యాల సామరస్య మిశ్రమాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క 52,000 చదరపు అడుగుల విశాలమైన ఇండోర్ సౌకర్యాలు, విలాసవంతమైన +4 క్లబ్‌హౌస్, కో-వర్కింగ్ స్పేస్‌లు, బాంకెట్ హాల్, సూపర్ మార్కెట్, మరెన్నో, అన్ని వయసుల నివాసితులకు అవసరమైన సేవలు అందిస్తాయి. పంచతంత్ర-నేపథ్యంలో పిల్లల ఆట స్థలం , అంకితమైన ఫిజియోథెరపీ గది వంటి ఆలోచనాత్మకమైన అంశాలు వంటి సామాజిక, సాంస్కృతిక ప్రదేశాలు కమ్యూనిటీ-కేంద్రీకృత జీవనం పట్ల యొక్క నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.వ్యవస్థాపకుడు - సీఈఓ అజితేష్ కొరుపోలు మాట్లాడుతూ మేము సాధారణానికి మించి జీవన ప్రాంగణాలను సృష్టించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాము. నగర కుటుంబాల విభిన్న అవసరాలను తీర్చడానికి ల్యాండ్‌మార్క్ రూపొందిం చబడింది. అదే సమయంలో సమాజం, అనుబంధం యొక్క భావాన్ని పెంపొందిం చుకుంటుంది. ప్రతి నివాసికి జీవన అనుభవాన్ని పెంచే అధిక- నాణ్యత కలిగిన గృహాలను అందించడంలో మా నిబద్ధతకు ఈ ప్రాజెక్ట్ నిదర్శనం. మా పట్ల చూపుతున్న నమ్మకంతో మేము గౌరవించబడుతున్నాము. పట్టణ జీవనాన్ని మార్చే మా ప్రయా ణాన్ని కొనసాగించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. ల్యాండ్‌మార్క్ ఉన్నటువంటి స్థానం, కీలకమైన రిటైల్ కేం ద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రు లు, ఐటి కేంద్రాలకు సులభంగా చేరుకునే అవకాశం అందిస్తుంది. నాణ్యతపై రాజీ పడకుండా సౌకర్యాన్ని కోరుకునే కుటుంబాలకు ఇది ఒక ఆదర్శవంతమైన ఎంపిక. ఈ ప్రాజెక్ట్‌తో కాంపౌండ్ వాల్‌ని పంచుకునే, రాబోయే, లేక్‌షోర్ మాల్, నివాసితులకు ఒక ఉత్సాహభరితమైన సామాజిక అనుభవాన్ని అందిస్తుంది. అదనంగా, కేవలం 100 మీటర్ల దూరంలో ఉన్న బాలానగర్ మెట్రో స్టేషన్, రోజువారీ ప్రయాణాలకు అద్భుతమైన కనెక్టివిటీని నిర్ధారిస్తుం ది. ల్యాండ్‌మార్క్ విజయం, దాని వినూత్న డిజైన్ పద్ధతులు, అత్యాధునిక నిర్మాణ సాంకేతికతతో రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కంపెనీ నిరంతరం ఆవిష్కరణలు చేస్తుందని నొక్కి చెబుతుంది. యొక్క ఆధునిక జీవనశైలి అవసరాలను కమ్యూనిటీ ఆధారిత, క్రియాత్మక ప్రాంగణాలతో మిళితం చేసే సామర్థ్యం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కంపెనీ వేగవంతమైన పెరుగుదలలో కీలకమైనది. భవిష్యత్ వ్యూహం దాని అద్భుతమైన విస్తరణలో ప్రతిబింబిస్తుంది, 8 మిలియన్ చదరపు అడుగులకు పైగా నివాస అభివృద్ధి జరుగనుంది. కొరుపోలు దార్శనిక నాయకత్వంలో, కంపెనీ అమ్మకాలు అద్భుతమైన వృద్ధిని సాధించాయి. 2022లో రూ. 700 కోట్ల నుండి 2024లో రూ.2200కోట్లకు పెరిగాయి. ల్యాండ్‌మార్క్ యొక్క విజయవంతమైన ప్రారంభం పట్టణ జీవితాన్ని పునర్నిర్వచించటానికి, రియల్ ఎస్టేట్ రంగం యొక్క భవిష్యత్తును రూపొందించడానికి కంపెనీ లక్ష్యంలో మరో కీలకమైన మైలురాయిని సూచిస్తుంది.



## అతిపెద్ద కేఫ్ నీలోఫర్‌ను ప్రారంభించిన మంత్రి డీ శ్రీధర్ బాబు



బంజారాహిల్స్ , మేజర్‌న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద టీ కేఫ్గా పేరు తెచ్చుకున్న కేఫ్ నీలోఫర్ తాజాగా హైటెక్ సిటీలోని రాయదుర్గంలో ప్రారంభమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ఈ కేఫ్ను ప్రారంభించారు. ఒకేసారి 700 మందికి అతిథ్యాన్ని అందించగల సామర్థ్యంతో పాటు రెండు టన్నుల నీలోఫర్ క్యాటిల్ ఆఫ్ లవ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలోని ఈ బ్రాండ్కు ఇది నగరంలో 9వ అవుట్లెట్. రెండు అంతస్తుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేఫ్లో రెండో అంతస్తును పార్టీ హాల్గా రూపొందించగా, బయట వెచ్చని వాతావరణంలో చాయ్ను ఆస్వాదించేందుకు ప్రత్యేక ఔట్డోర్ డైనింగ్ ఏర్పాటు చేశారు.కేఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అనుముల శశాంక్ మాట్లాడుతూ, గత 47 ఏళ్ల వారసత్వాన్ని నిలబెట్టుకుంటూ ఆధునికతను మిళితం చేయడం ద్వారా కొత్త తరహా కేఫ్ అనుభూతిని తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రామాణిక హైదరాబాదీ చాయ్కు కొత్త వుంతలు తొక్కేందుకు నానుబంధ వంటకాలు, మిల్లెట్ వంటకాలు, రైస్ కాంబోలు, బన్ మస్కా, మలై బన్, కునాఫా చీజ్కేక్ లాంటి రకరకాల ఐటెంలను మెనూలో చేర్చినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబీర్ అలీ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏకే ఖాన్, మాజీ ఎంపీ ఎస్ వేణుగోపాల చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కేఫ్ వ్యవస్థాపకుడు అనుముల బాబూ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన మర్యాద అశోక్ రమాదేవిలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం కోసం కూకట్ పల్లి వాస్తమ్యలు మర్యాద అశోక్ రమాదేవిలు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావుకి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచం ద్రస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకోసం నీటిని పొదుపు చేద్దాం

### కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి పొదుపుపై... జలమండలి అధికారులు అవగాహనా సదస్సు




కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో నీరు పొదువు, ఇంకుడుగుంతలు అవసరం, నీటిని వృాఎధా, తగ్గించడం,రాబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై జలమండలి అధికారులు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కొండాపూర్ లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీటి సమస్య తలెత్తకుండా ప్రతి కాలనీలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వారు కాలనీ వాసులకు సూచించారు.అనవసరంగా నీరు వృాఎధా చేయొద్దని అన్నారు.నీటిని వృాఎధా చేయకుండా భవిష్యత్తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స జీ.ఎం.రాజేష్, డీజీఎం శరత్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్, డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ఏ, బి, సి, బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ పోలీసు సిబ్బందికి ధైర్యం సేవలకు గుర్తింపుగా...

# సీపీ అవినాష్ మొహంత్ రివార్డులు అందజేత







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సైబరాబాద్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పిపిలు/అడ్ల.పిపి/ఎపిపి, ఐఓలు, ఎస్హెచ్ఓలు, లైజన్ అధికారులు కోర్టు కానిస్టేబుల్ అధికారులతో రివార్డ్ మేళా నిర్వహించారు. ఈ సమావేశానికి 84 మందికి పైగా అధికారులు హాజరయ్యారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయంతో సాక్షులకు బ్రీఫింగ్ ఆధారాలను రక్షించే మొత్తం ప్రక్రియను విశ్లేషించారు. మంచి పని చేసిన పిపిలు/అడ్ల.పిపి/ఎపిపి, ఐఓలు, ఎస్హెచ్ఓలు, లైజన్ అధికారులు కోర్టు కానిస్టేబుల్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.దీనికి అన్ని జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ క్రైమ్స్, సైబరాబాద్ నగర ఏసీపీలు కూడా హాజరయ్యారు.అనంతరం క్రిమినల్ కేసుల్లో దోషులుగా నిర్ధారణ అయినందుకు అన్ని సిడిఓలు, ఐఓ లు, ఎంపిపి లు,పిపి లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి అభినందించారు. పోక్సో , హత్య, ఆర్థిక నేరం, దోపిడీ, చైన్ స్నాచింగ్ దోపిడీకి సంబంధించిన కేసులలో దోషులుగా నిర్ధారణ రేటును పెంచడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. నేరారోపణ రేటును మెరుగుపరచడానికి జోనల్ డీసీపీ లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తో నెలవారీ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అధిక ప్రభావం చూపే కేసులపై ఖచ్చితమైన దర్యాప్తు క్రమం తప్పకుండా తదుపరి చర్యల అవసరాన్ని వివరించారు. నేరారోపణ రేటును పెంచడంలో, ముఖ్యంగా జీవిత ఖైదు కేసుల్లో వారి అత్యుత్తమ కృషిని గుర్తించి పీపీ లు/అడిషనల్ పీపీ,ఎంపిపిలు,ఐఓలు,ఎస్ హెచ్ఓ లు , లైజన్ ఆఫీసర్లు వంటి కీలక సహకారులకు సీపీ మొహంతి ప్రశంసలు రివార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జె.టి.సి. ట్రాఫిక్ డా.గజరావు భూపాల్, ఐపీఎస్., డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. మంజుల దేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. రఘు (ఎల్బీ నగర్ కోర్టు), పిపిలు/ఎపిపిలు, ఎల్.సి.నాయక్ (డిసిపి క్రైమ్స్)., మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్, ఐపీఎస్., మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డిసిపి కె.సురేష్ కుమార్, ఐపీఎస్., రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, ఐపీఎస్.,శంషాబాద్ డిసిపి. బి.రాజేష్, ఇఓడబ్ల్యు డిసిపి ప్రసాద్, సైబరాబాద్ డిసిపి సైబర్ క్రైమ్స్ బాలాదేవి, డిసిపి స్పెషల్ బ్రాంచ్ బి. సాయి , ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డిసిపి సృజన కర్ణం, ప్రధాన కార్యాలయ డిసిపి సంజీవ్, అదనపు డిసిఎస్పి, ఎసిఎస్పి, ఎస్హెచ్ఓలు, ఐఓలు, సిడిఓలు రాచకొండ,హైదరాబాద్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షునికి వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన సాయికుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షునిగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కోరదల నరేష్ నివాసానికి విచ్చేసిన సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి శాలువాతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, లంగటి నరేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి స్రవంతి , విజయం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు కమలాకర్ రెడ్డి, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు అత్తరి రమేష్, మహిళా మోర్చా నాయకురాలు రజిని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలకు కృతజ్ఞతలు

★ఓబీసీ లాయర్స్ జేఏసీ నేతలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించేందుకు సహకరించిన అన్ని రాజకీయ పక్షాలు, ప్రభుత్వానికి ఓబిసి లాయర్స్ నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లాయర్స్ జేఏసీ చైర్మన్ తలకొక్కుల రాజు ఇతర ఓబీసీ నేతలతో కలిసి మాట్లాడారు. ఈ చట్టంతో న్యాయపరంగా అన్ని లోయర్ కోర్టుల నుంచి హైకోర్టు వరకు ఏజీపీ జి పి , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రాష్ట్ర ప్రభుత్వం నియమించే నియామకాలలో 42% ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి చట్టానికి ఉన్న అవరోధాలను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో మా ఓబిసి లాయర్ మిగతా ఓబీసీ సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణతో ఉద్యమిస్తామని స్పష్టం చేసారు. ఈనెల 31న అన్ని బిసి, న్యాయవాద సంఘాలతో ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసుకొని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ కన్వీనర్ కోల జనార్ధన్, ఐ ఎల్ పి ఏ అధ్యక్షుడు వూస మల్లేశం, లాయర్స్ జాకు కన్వీనర్స్ టి రాహుల్, వంశీకృష్ణ, సెక్రటరీ కొండూరు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్

## మురుగు నీటి పరిష్కారానికి కృషి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నగర అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం బంజారాహిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీలో రూ. 1.71 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఫ్లాట్ నెం. 160/ఎ నుండి ఒమెగా హాస్పిటల్ వరకు రూ. 1.21 కోట్ల వ్యయంతో మురుగు నీటి పైప్ లైన్ ను పున:నిర్మాణం, రూ. 22 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీ గల జీహెచ్ఎంసీ పార్కు నుండి ఎమ్మెల్యే కాలనీ రోడ్ 12 వరకు మురుగు నీటి లీకేజీ, ఓవర్ ఫ్లో నివారణకు ప్రధాన సీవరేజ్ పైప్ లైన్ ఏర్పాటుకు, రూ. 28 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీ ఫ్లాట్ నెం 11 బి నుండి 2బి వరకు మురుగు నీరు నిల్వకుండా సీవరేజ్ స్థానంలో 300 ఎం.ఎం ఆర్.సి.సి ఎన్.పి.ఎస్ శివరేజ్ లైన్ వేయుటకు మేయర్ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మురునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మురునీటి నిల్వలు, ఓవర్ ఫ్లో, లీకేజీల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన



మురుగునీటి వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స జీ.ఎం హరిశంకర్, మేనేజర్ రాంబాబు, జీహెచ్ఎంసీ ఈఈ విజయ్ కుమార్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ లో పలు ప్రాంతాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్య లు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాద వ్ చెప్పారు. శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమె, గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా పాడై పోయిన పవర్ బోర్ బాల్స్ ను తన సొంత డబ్బులతో మరమ్మ తు చేయించి, నీటి సరఫరా పునరుద్ధరించారు. ఎండాకాలంలో తమ బస్తిలో నీటి ఇక్కట్లను గుర్తించి, తన సొంత డబ్బులుతో బోరు మరమ్మతు చేయించి వినియోగంలోకి తెచ్చినందుకు ఈ సందర్భంగా స్థానికులు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా పని చేస్తున్నానని చెప్పారు. ఎండాకాలంలో ప్రజలు ముఖ్యంగా మురికి వాడల్లో మహిళలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని సమ స్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

# వర్గీకరణ నిరుపేద ఎస్సీలను మరింత పేదలుగా మార్చడమే.

## డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు

సైఫాబాద్/ మేజర్ న్యూస్ : ఎస్సి జాబితా లో సవరణ చేసే అధికారాన్ని రాష్ట్రపతి నుండి పరోక్షంగా బీజేపీ గుంజుకుని ఎస్సి వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడమంటేనే, రిజర్వేషన్స్ తొలగించడం అని, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. ఎస్సి,ఎస్టీ లను వర్గీకరణ చేయండి అని బీజేపీ తెలంగాణా ముఖ్యంత్రికి సుప్రీం కోర్టు ద్వారా చెప్పిస్తే అందులో క్రిమిలేయర్ ను వ్యతిరేకించి కేవలం ఎస్సి వర్గీకరణ చేయడం మాల లను అందులో పేద గ్రామీణ మాలలను పరోక్షంగా విద్య, ఉద్యోగ రంగాల్లో చంపడం లాంటిదని పబ్బతి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ లో నోరుమూసుకుని కూర్చు



న్న కొంతమంది మాల ప్రతినిధుల ముఖ్యమంత్రి మాల ప్రతిధుల దిష్టి బొమ్మలను తాగులబెట్టాలనిపిలువు నిచ్చారు. ప్రభుత్వ భజనచేస్తున్న మాల సంఘాలు ఇకనైనా వైఖరి మార్చుకోవాలన్నారు. కూర్చున్న ఏ ఒక్క మాల ప్రజా ప్రతినిధులు మాల ల పైన మాట్లాడే అవకాశం, నైతికత లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా ఆరోపణలు చేశారు.

# వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డీపీ అండర్ – లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోవు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో చలి వేంద్రాన్ని ప్రారంభించిన కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మండుతున్న ఏండలకుగాను గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతుల,వినియోగదారుల,హమాలీల,వ్యాపారుల దాహార్తిని తీర్చేందుకు మార్కెట్ యార్డులో ప్రత్యేకంగా మూడు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించి,స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఉదయం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా మూడు చోట్ల చలి వేంద్రాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకోసం అహర్నిశలు పాటుపడుతుందని,రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే ప్రత్యేకంగా తాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ఏండలు భగ్గుమంటున్నందున,మండు టెండలనుసైతం రైతులు లేక్క చేయకుండా,నగర శివారు ప్రాంతాలనుంచేగాక, ఇతర రాష్ట్రాలనుంచికూడ కూరగాయలు,పూలు తీసుకువస్తున్న రైతులు తాగునీటి కోసం ఏలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. తాను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మార్కెట్ యార్డును పూర్తిగా పరిశీలించడం జరిగిందని, మార్కెట్‌లో నెలకున్న సమస్యలను దశలవారిగాపరిష్కరించేందుకు కమిటీ నూతన పాలకవర్గం పూర్తిగా కృషి చేస్తుందన్నారు. మండుటెండలనుసైతం లేక్క చేయకుండా కూరగాయలు,పూల మార్కెట్‌కు వచ్చే వారికి తాగునీటిని అందించేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ సెక్రెటరి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీబీపై ప్రతి ఒక్కరికి అవగాహన అవశ్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మేడ్చల్ జిల్లా స్థాయిలో టీ.బి. (క్షయ) పై అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకుని రూపొం దించిన బ్రోచర్ ను శని వారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ...టీబీ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవశ్యమన్నారు. ఇందులో భాగంగా టీ.బి. నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేది ఉదయం 10 గంటలకు కూకట్ పల్లి లోని రామ్ దేవ్ రావు హాస్పిటల్ వద్ద నిర్వ హించనున్న అవగాహన ర్యాలీని జయప్రదం చేయాలని పిలువునిచ్చారు.ఈ కార్యక్రమం లో టీ.బి. నియంత్రణ సూపర్ వైజర్లు రామోజీ, గిరిప్రసాద్, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యా నంద్ రావు, సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృధాను అరికడదాం – పొదుపును పాటిద్దాం

## సీడ్ స్వచ్ఛంద సంస్థ నీటి దినోత్సవ కార్యక్రమంలో వక్తలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సౌజన్యంతో సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి జనరల్ మేనేజర్ డి. శ్రీనివాస్‌రెడ్డి హాజరై పిల్లలకు ప్రపంచ నీటి దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు నీటి వృధాను అరికట్టడంలో విధ్యార్థుల పాత్ర కీలకంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఇతర నివాస గృహాల వారికి నీటి సంరక్షణ చర్యలు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నివాస గృహానికి ఇంకుడు గుంత ఉండేటట్లు తెలియచెప్పాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు దినేష్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్మించిన ఇంకుడు గుంతలు దాని ప్రతిఫలం పిల్లలకు విరిస్తు భోజన సమయంలో పిల్లలు నీటి వృధా చేయకుండా చూడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ. ఓ ఎస్ నాగబ్రహ్మాచారి, మేనేజర్ భవ్య, వెన్నెల, జలమండలి డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,ప్రచార కార్యదర్శి వైదిక్,సభ్యులు ముఖీమ్ ఖురేషి, ఆసుపత్రి యూనిట్ నేతలు శివకుమార్,చంద్రశేఖర్,కుటుంబ సభ్యులు సయ్యద్ వసీం అమీర్,సయ్యద్ రిజ్వాన్,ఏ.పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్,హబీబ్,మహ్మద్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో తన తల్లిదండ్రుల స్మారకార్థం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఎన్జీఓస్ కాలనీ స్వామి వివేకానంద పార్కును సందర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని స్వామి వివేకానంద పార్కును శనివారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించి పార్కులో సమస్యలను తెలుసుకున్నారు. పార్కులో మూత్ర శాలలు వినియోగం లో లేవని, వీధి దీపాలు సరిగ్గా లేవని, ఓపెన్ జిమ్ పరికరాలు ఉపయోగంలో లేవని వాకర్స్ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ సంబందిత అధికారులతో చర్చించి పార్కులో ఉన్నచెత్త కుప్పలను తొలగించాలని, ఓపెన్ జిమ్ పరికరాలకు మరమ్మతులు చేయించాలని సూచించారు. అతి త్వరలో పార్కులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వాకర్స్‌కు వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం..

### పదవ తరగతి విద్యార్థిని మృతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలో ఘోర రోడ్డు ప్రమాదం సంబంధించింది. గచ్చిబౌలి ఫ్లైఓవర్ పై ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు చక్రాల కింద పడి 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని మృతి చెందగా, ఆమె అన్నకు తీవ్ర గాయాలు అయిన ఘటన శనివారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీకి చెందిన ప్రభాతి ఛత్రియ (16) టెలికాంనగర్ లో 10వ తరగతి పరీక్షలు రాస్తుంది. రోజు మాదిరిగానే శనివారం తన అన్న సుమన్ ఛత్రియ బైక్ పై పరీక్షకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో గచ్చిబౌలి ఫ్లైఓవర్ వద్ద వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం డబ్బుల్ డెక్కర్ ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడింది. ఈ ఘటనలో బైక్ పై కూర్చున్న ప్రభాతి ఛత్రియ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె అన్న సుమన్ ఛత్రియాకు తీవ్ర కాగా అతనిని హుటాహుటిన దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన ప్రభాతి ఛత్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆస్తిపన్ను వసూళ్ళలో వేగం పెంచండి : మల్కాజిగిరి డీసీ రాజు

## నేటి వరకు వసూలైన ఆదాయం...రూ 40.47 కోట్లు, ఇంకా బకాయిలు రూ 9.80 కోట్లు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ళలో వేగవంతం చేయాలని ఉప కమిషనర్ జి.రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆస్తి పన్ను అధికారులతో తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఇదే చివరి అవకాశమన్నారు. బకాయిలు పడ్డ ఆస్తిపన్ను పై 90% వడ్డీని మాఫీ చేయడానికి ప్రభుత్వం వన్ టైమ్ స్కీమ్ (ఓటీఎస్)ని ప్రతిపాదించిందనని, పన్ను చెల్లింపు దారులు 2024-25 సంవత్సరానికి అపరాధ రుసుము 90% మాఫీ పోగా, కేవలం 10% శాతం అపరాధ రుసుం మాత్రమే చెల్లించేందుకు వారికిదే చివరి, గొప్ప అవకాశమన్నా రు.కావున మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గృహ, వాణిజ్య వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డీసీ సూచించారు. ఇప్పటివరకు 202425 సం.కు గాను మొత్తం 40.47 కోట్ల రూపాయలు వసూలైందని, ఇంకా 9.80 కోట్లు రూపాయలు వసూలు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. బకాయి ఉన్న ఆస్తిపన్ను చెల్లింపుదారులకు వారెంట్లు జారీ చేస్తూ, చట్టప్రకారం పన్నులు వసూలు చేస్తున్నా మన్నారు. కావున పెద్ద పెద్ద సంస్థలు, సినిమా హాల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్ యజమానులు ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్సు ఫీజులు చెలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బి.జె.పి. మెహిదీపట్నం డివిజన్ బలోపేతానికి అందరు కృషిచేయాలి-సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః మెహిదీపట్నం డివిజన్‌లో బి.జె.పి. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు,నాయకులందరు సమిష్టిగా తమవంతు కృషి చేయాలని బి.జె.పి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్య క్షులు లంకల దీపక్‌రెడ్డి అన్నారు. శనివారం మెహిదీపట్నం లోని అంబ గార్డెన్‌లో బి.జె.పి. మెహిదీపట్నం డివిజన్ నూతన అధ్యక్షులు చింతల రాజేష్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెహిదీపట్నం డివిజన్ నూతన కార్యవర్గం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అధ్యక్షులుగా చింతల రాజేష్ ఎన్నికైన ఆయన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా లంకల దీపక్‌రెడ్డి ప్రత్యేకంగా నూతన డివిజన్ కార్యవర్గంను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభి నందించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. సీనియర్ నేతలు డా. గౌతంరావు,సాయి సందీప్,రాహుల్ చంద్ర,భుజే oదర్‌రావు,కొల్లూరు పవన్‌కుమార్, ద న్ రాజ్,బాబూరావు,సువంత్,వేణుగోపాల్ తోపాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి: పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తి కాలనీలో రూ.35.00 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో మొగులమ్మ బస్తి కాలనీ లో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు . అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ఝాన్సీ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఈసీఐఎల్‌లో జీవీఎస్ గ్రాండ్

# ఓయో హోటల్‌ను సీజ్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- మైనర్లను ఓయో హోటల్‌కు అనుమతించడం సిగ్గు చేటు
- రాష్ట్ర ప్రభుత్వం ఓయో హోటళ్లపై ఉక్కుపాదం మోపాలి
- ఏఐవైఎఫ్,ఎన్ఎఫ్ఐడబ్ల్యు డిమాండ్




కాప్రా, మేజర్‌న్యూస్ : మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా ఓయో హోటల్ కు అనుమతించి అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపిస్తున్న ఈసీఐఎల్, కమాలనగర్ లోని జీవీఎస్ గ్రాండ్ ఓయో హోటల్ ను సీజ్ చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హోటల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లలోకి మైనర్ లను అనుమతించొద్దని ఉన్న, ఆ నిబంధనలను ఉల్లంగిస్తూ జీవీఎస్ గ్రాండ్ హోటల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి మైనర్ లను అనుమతించిందని వారు ఆరోపించారు. ఈ కారణంగానే గత రెండు రోజుల క్రితం సదరు హోటల్ లో ఇద్దరు మైనర్లను అనుమతించడం, వారిపై లైంగిక వేధింపులు జరగడం, తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు వారిని రెస్క్యూ చేశారన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారన్నారు. అదే విధంగా ఓయో హోటళ్లలో అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా జరుగుతున్నా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఈ విషయం పై స్పందించి, తగు కఠిన చర్యలకు అదేశించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరియు హైదరాబాద్ వ్యాప్తంగా ఓయో హోటళ్ల పేరిట విచ్చలవిడిగా రెసిడెన్షియల్ ప్రజా జనావాసాల మధ్య పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, వీటికి యంత్రాంగం ఏమి అనుమతులు ఇస్తుందో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల చుట్టు పక్కల ఉన్న ఓయో హోటళ్లను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.మహిళలు, విద్యార్థినులకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని వారు అన్నారు. ప్రజా శ్రేయస్సు కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే ఓయో హోటల్స్ లో జరుగుతున్న అన్ని రకాల కార్యకలాపాలపై దృష్టి సారించి, ముమ్మర విస్తృత తనికీలు చేపట్టాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలువునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షురాలు రజినీ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి గిరి బాబు, ఉపాధ్యక్షుడు శేఖర్, రవి, కుమార్, సోహైల్, ఏఐఎస్ఎఫ్ నేతలు సతీష్ కుమార్, మహేష్,ప్రదీప్ పాల్గొన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి పడి కార్మికుడి మృతి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః నాలుగు అంతస్తుల బిల్డింగ్పై నుంచి పడి కార్మికుడు మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరి కుంట సమీపంలోని వెంకటేశ్వర కాలనీ రోడ్ నెం.3లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థానారాయణపురానికి చెందిన నర్సింహ (50) శనివారం ఉదయం వెంకటేశ్వర కాలనీలోని ఓ బిల్డింగ్లోని 4వ అంతస్తులో సెంట్రింగ్ డబ్బాలు విప్పుతుండగా అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా, నర్సింహకు భార్య గాలమ్మ, ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు.

## కళ్ళద్దాల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆఫీస్ లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల 23వ తేదీన కంటి పరీక్షలు నిర్వహించారు. కళ్ళ అద్దాలు అవసరమైన వారికి శనివారం చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు గిరిబాబు, జనార్ధన్, దశరథ, మారయ్య, కృష్ణ, వెంకటేశం, చరణ్, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ మహల్లా బస్తీలో నూతన డ్రైనేజీ పనుల పరిశీలన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రజల ఉపయోగకరమైన పనులు పద్ధతిగా జరగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ అన్నారు. శనివారం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ఆదేశాల మేరకు జలమండలి అధికారులతో కలిసి రాజ్ మహల్లా బస్తీని సందర్శించారు. రూ. 15 లక్షల నిధులతో చేపట్టిన నూతన డ్రైనేజీ లైన్ పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ఉండాలని సూచించారు. పటిష్టమైన మ్యానువల్స్ తో డ్రైనేజ్ లైన్ నిర్మాణం జరగాలని కోరారు. ఈ డ్రైనేజీ లైన్ ఏర్పాటుతో మూడు దశాబ్దాల బస్తీ వాసుల కోరిక నెరవేరుతున్నదని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ సహకారంతో ఈ పనులు ప్రారంభించామని ఆయన అన్నారు. డ్రైనేజ్ నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ కు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ఉమామహేశ్వర్, సివరేజ్ ఇన్స్పెక్టర్ సుబ్బయ్య, బస్తీ వాసులు జానకిరామ్, అరుణ్ కుమార్, రాఘువేంద్ర, కమల్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, కారుకులైన నిందితు లను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన, నేరేడ్ మెట్ పిఎస్ లో, ఏసిపి మహేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ అలవాటు పడి యువకులు డబ్బులు కోల్ప వడంతో పాటుగా తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా డ్రగ్స్ నియంత్రణకు పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలా గే ఐపీఎల్ క్రికెట్ ప్రారంభం కావడంతో కొంద రు అక్రమంగా బెట్టింగ్ కు పాల్పడుతుంటా రని, యువత మోసపోకుండా పోలీసులు వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు బి కే శ్రీనివాస్, చంద్ర శేఖర్, ఎస్ఆర్ ప్రసాద్, పోతుల వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, సిరిగిరి రాజు, ఆశ, బాలరాజు యాదవ్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో బొంతు శ్రీదేవి యాదవ్





### కొత్తగా ఎన్నికైన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులను సన్మానించిన మేయర్




కాప్రా, మేజర్‌న్యూస్: స్టాం డింగ్ కౌన్సిల్ మీటింగ్ గురువారం రోజున నిర్వహిం చాలని అలాగే అత్యవసర సమస్యలపై నగర అభివృద్ధి కొరకై సభ సాఫీగా జరగాలని స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులతో కలసి దిశ నిర్దేశిం చిన మేయర్ కమిషనర్. స్టాండింగ్ కౌన్సిల్‌లో బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ నగర అభివృద్ధి ధ్యేయ ంగా మహానగర సుందరీకరణ కొరకై రాష్ట్ర బడ్జెట్లో (3101.21) కోట్లు, ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బొంతు శ్రీదేవి యాదవ్ అలాగే (11) అంశాల ఏజెండాలో (9) కీలక అంశా లను ఆమోదం తెలిపిన కౌన్సిల్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్, ఎంఐఎం స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్ జోనల్ కమిషనర్స్, జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్, సిసి రోడ్ల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్బాబుని కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు, శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టెర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు అలాగే నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్, సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గీతాంజలి స్కూల్ ఎకాడమిక్ ఎక్స్‌పో



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కూకట్‌పల్లి 7వ ఫేజ్‌లో గల గీతాంజలి మోడల్ స్కూల్‌లో శనివారం ఎకాడమిక్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులు పలు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో విద్యార్థులచే తయారు చేయబడిన పరికరాలు చూపరులను ఆకర్షించగా వాటి ఉపయోగాలను విద్యార్థులు సందర్శకులకు తెలిపిన విధానం అందరిని ఆకట్టుకుంది. దీనిపై గీతాంజలి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ రవిబాబు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు ఇలాంటి ప్రదర్శనలు అద్దం పడతాయని వారి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న ఈ పోటీ ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ ఎక్స్‌పో విజయానికి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల కష్టం చాలా అభినందనీయమని వారికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మా యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.

### నీటిని పొదుపుగా వాడుదాం...

# భూగర్భ జలాలను కాపాడుకుందాం

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని, అం దరం ఒక సంకల్పం తీసుకుని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నీటిని పొదు పుగా వాడుకుందాం-వచ్చే తరాలకు తగిన అవకాశం కల్పిద్దాంఅని,అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి,ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతుందని రాష్ట్ర బి.సి.,రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తీసుకుంటున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నీటి చుక్కను పొదుపు చేసుకుంటూ కాపాడుకోవాలని,భవిష్యత్ తరాలకు ఏలాంటి ఇబ్బందులు లేకండా చూడాలని ఆయన కోరారు. నీటిని పొదుపుచేసే చర్యలు తీసుకునేందుకు తగిన సంకల్పం తీసుకుని ప్రతి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### అధికారుల సహకారంతో

# అభివృద్ధి పనులను వేగవంతం చేసుకుందాం

#### సమీక్ష సమావేశంలో..బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు, నాయకులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అధికారుల సంపూర్ణ సహకారం, సమన్వయంతో అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసుకుందామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ కార్పొరేటర్ లు, నాయకులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి పనుల పురోగతిపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్లను త్రీ ఫేస్కు మార్చడం, అవసరమైన ప్రాంతా ల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం, నీటి నిల్వలు, మురుగునీటి పారుదల కోసం బాక్స్ డ్రైన్ల నిర్మాణం, వేసవి కాలంలో మంచి నీటి సరఫరా నిలకడగా ఉండేలా చూడటం, కొత్త రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ అవసరాలను గుర్తించి ప్రతిపాదన లు రూపొందించడం తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిశోర్ గౌడ్, సీనియ ర్ నాయకులు రావుల అంజయ్య, పరశురాంరెడ్డి, డొలి రమేష్, ఢిల్లీ పరమేశ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ యాదవ్, సిద్ది రాములు, చిన్నయాదవ్, వెంకటేష్ యాదవ్, భైరి అనిల్, శోభన్, సందీప్ యాదవ్, శరణ్ గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### భాష్యం స్కూల్‌లో

# ఘనంగా గ్రాడ్యుయేషన్ సంబరాలు



కాప్రా, మేజర్‌న్యూస్: భాష్యం స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సంబరాలు మహేష్ నగర్ భాష్యం స్కూల్లో శనివారం ప్రీ గ్రాడ్యుయేషన్ డే 2024-2025 అకాడమిక్ సంబరాలను ఘనంగా నిర్వహించారు.స్కూల్ ప్రిన్సిపాల్ దివ్యకీర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ పజ్జూరి ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ సౌమ్య రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# నగర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

• జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి • జీహెచ్ఎంసీకి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు • స్టాండింగ్ కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించిన మేయర్, కమిషనర్ • స్టాండింగ్ కమిటీలో 8 అంశాలకు కమిటీ ఆమోదం






హైదరాబాద్, మార్చి 22: ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృఎద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్టాండింగ్ కమిటీ సభ్యులను కోరారు. శనివారం సాయంత్రం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటి సభ్యులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి అభినందనలు తెలువుతూ సభ్యులందరిని శాలువలతో సన్మానించారు. అనంతరం అధికారులు, స్టాండింగ్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటికి అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అని, నిర్మాణాత్మక, ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృఎద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో కమిటీ సమావేశాలను నిర్వహించుకుని అన్ని అంశాలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృఎషి చేద్దామని అన్నారు. స్టాండింగ్ కమిటీ నిబంధనల గురించి సభ్యులకు వివరించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కి పెద్దయెత్తున నిధులను మంజూరు చేస్తున్నది. హైదరాబాద్ ను గ్లోబల్ సిటీ గా అభివృఎద్ధి చేయుటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి జిహెచ్ఎంసి తరవున మేయర్ కృఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహాలక్ష్మి రమన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బురుగడ్డ వుష్ప నగేష్ పాల్గొన్నారు. అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్ర దేవి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అవూర్వ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, సి.ఇ రత్నాకర్, చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. **స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు:** 1. స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక పూర్తి అయినందున ప్రతి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించడానికి కమిటీ ఆమోదం. 2. అల్వాల్ గ్రామానికి చెందిన గ్రామకంఠం లోని 0.11 గుంటల భూమిని మేడ్చల్ డివిజన్ లో కొత్త అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారికి కేటాయించుటకు కార్పొరేషన్ ఎన్.ఓ.సి జారీచేయుటకు కమిటీ ఆమోదం. 3. జీహెచ్ఎంసీ జనవరి నెల యొక్క ఆదాయ వ్యయాల వివరాలు కమిటీకి సమాచారం నిమిత్తం సమర్పించడం జరిగింది. 4. 2024–25 ఆర్థిక సంవత్సరానికి వన్ టైమ్ స్కీమ్ కింద 90% బకాయి వడ్డీని మాఫీ చేయడం, స్టాండింగ్ కమిటీ ఆమోదంతో అనుమతి కోరుతూ ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం. 5. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ () కింద గుడిమల్కావూర్ ఫ్లవర్ మార్కెట్లో ఉన్న కుమందన్ బౌలి హెరిటేజ్ స్ట్రక్చర్ (చారిత్రక మెట్ల బావి) పరిరక్షణ, అభివృఎద్ధి కి గాను ఇండియన్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఆర్థిక సహకారంతో రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో వునరుద్ధరణ, పరిరక్షణ కోసం మొదటి దశలో 18 నెలల పాటు నిర్మాణ్ ఎన్జిఓ ఆర్గనైజేషన్ తో ఖైతరాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం. 6. చాంద్రాయణ గుట్ట బండ్లగూడ లో గల ప్రోగ్రెస్ స్కూల్ నుండి క్రిస్టల్ టౌన్, డెలివరీ కొరియర్ సర్వీస్ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్, ౖరోడ్ నిర్మాణాలకు రూ. 2.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం. 7. శేరిలింగంపల్లి మండలం, లింగంపల్లి గ్రామంలో నల్లగండ్ల చెరువు వద్ద మురుగు మళ్లింవునకు రూ. 3.35 కోట్ల తో చేపట్టేందుకు టెండర్ పిలువడానికి అడ్మినిస్ట్రేటివ్ మంజూరు కు కమిటీ ఆమోదం. 8. శేరిలింగంపల్లి జోన్ కొండావూర్ గ్రామంలో గల కుడి కుంట ను సి.ఎస్.ఆర్ కింద వునరుద్ధరణకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో మెస్సర్స్ సాహీ ఎన్.జి.ఓ తో ఆరు నెలల కాలానికి అడిషనల్ కమిషనర్ లేక్స్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.

# మహిళా యూనివర్సిటీలో సౌర విద్యుత్ వ్యవస్థ ప్రారంభం

ప్రారంభించిన వి సీ, ప్రొఫెసర్ సూర్య ధనంజయ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కోఠి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం 25 కే డబ్ల్యూ సౌర విద్యుత్ వ్యవస్థను యూనివర్సిటీ విసి, ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ప్రారంభించారు. అనంతరం డి బి ఎస్ ఇండియా స్పాన్సర్ చేసిన మూడు నెలల డేటా సైన్స్ ప్రోగ్రామ్ ను పూర్తి చేసిన 55 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# చెన్నైలో అఖిలపక్షం సమావేశంలో కేటీఆర్ నేతృత్వంలో పాల్గొన్న బీఆర్ఎస్ బృందం






దుండిగల్ మేజర్ న్యూస్ : తమిళనాడులోని అధికారపక్షం డీఎంకే శనివారం దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు కేటీఆర్ నేతృఎత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధి బృఎందం పాల్గొన్నారు. ఈ సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# పేద బాలలకు భోజన వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రాణి గంజ్ లోని ఫోరం ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్ లోని 50 మంది అనాథ పిల్లలకు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి జె.అన్నపూర్ణ దాతగా వ్యవహారించారని, ఆమె మనవడు (జమ్మల మడక సుబ్రహ్మణ్య స్వరాజ్ కుమారుడు) లక్ష్మిరణ వీర్ 6వ వుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ని 50 మంది పిల్లల కు భోజనాలు పెట్టామ న్నా రు. తెలంగాణ ఇంచార్జ్ భిక్షపతి పర్యవే క్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు జి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ డిజిటల్ సేఫ్టీని ఉపయోగించుకోవాలి

• సీనియర్ సిటిజన్స్ జాతి నిర్మాతలు • అశ్విత సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాదెళ్ల పాపారావు
• 2030-40 నాటికి సీనియర్ సిటిజన్ సంఖ్య పెరుగుతుంది: ప్రొఫెసర్ కావ్య




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మహేంద్ర అశ్విత గృఎహ సముదాయంలో అశ్విత సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కె.పి.హెచ్.బి. కాలనీ 13వ పేజీలోని నెలవారి సమావేశం లో భాగం గా హెల్పేజ్ ఇండియా భాగస్వామ్యంతో డిజిటల్ సేఫ్టీ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్పేజ్ ఇండియా కోఆర్డినేటర్ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ డిజిటల్ సేఫ్టీ పై పలు సందేహాలను వ్యక్తం చేశారు. వారి సందేహాలను కోఆర్డినేటర్ శ్యామ్ నివృఎత్తి చేశారు. అనంతరం జరిగిన మహిళా వయోధికుల అత్యధికంగా హాజరైన కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. ప్రొఫెసర్ ఎం కావ్య ఆధ్వర్యంలో జరిగిన చర్చ కార్యక్రమంలో భాగంగా 2030–40 నాటికి పెరగడానికి అవకాశం ఉన్న వృఎద్ధుల సంఖ్య గురించి వివరంగా భవిష్యత్తులో సమాజంపై ప్రభావం వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల పాపారావు, పి. కృఎష్ణ, పిఎస్విఎన్ మూర్తి, సుబ్రహ్మణ్యం, అర్జునరావు, పీకే రాయ్, ఎమ్ ఎమ్ రావు, శ్యామ్, మల్లేశ్వరరావు, ఆదిలక్ష్మి, విజయ విఠల్, ఆస్కా సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృఎష్ణ హరిప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## లో– ప్రెషర్ నీటి సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలలో తాగునీటి సరఫరాలో తలెత్తుతున్న లో– ప్రెషర్ సమస్యను జలమండలి అధికారులు పరిష్కరించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. శనివారం ఆయన, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్ లో పర్యటించారు. ఈ సందర్భం గా స్థానికులు, మంచి నీటి లో ప్రెషర్ సమస్య ల పై ఫిర్యాదు చేశారు. దీనికి వెంటనే స్పం దించిన కార్పొరేటర్, స్థానికుల ఇళ్లలో జరు గుతున్న నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లో– ప్రెషర్ తాగం నీటి సమస్యను వారం రోజులలోగా పరిష్కరించాలని జలమండలి మేనేజర్ నవీన్, లైన్ మాన్ నరేష్ లకు సూచించారు. అదే విధంగా వంగి పోయి, ప్రమాదకరంగా ఉన్న కరెంటు పొల్స్ మార్చాలని ట్రాన్స్ కో ఏ.ఈ శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వల్లి, శివానంద్, మూర్తి, భాను, శాస్త్రీ తది తరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ఎస్.ఎం. దేశ్ ముఖ్ అనారోగ్య కారణాలతో మృతి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో పాటు పలువురు ప్రముఖుల నివాళులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రముఖ సీనియర్ న్యాయ వాది అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం రాత్ర మృా ఎతి చెందారు. గత కొద్ది సంవ్సరాలుగా అయన క్యాన్సర్ వ్యాధి కారణంగా ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజులు క్రితం ఆరోగ్య సమస్యలు రావడం తో అయన సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రి లో వైద్య చికిత్స ను అందిస్తున్నారు. వైద్య నిపుణులు చికిత్స అందిస్తున్న సమయం లోనే అయన తుది శ్వాస విడిచారు. దీంతో ఆయన పార్థివ దేహాన్ని సందర్శనార్థం పంజాగుట్ట లోని అయన స్వగ్రా ఎహం లో వుంచారు. అయన గతంలో నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ కి కార్యదర్శి గా, అధ్యక్షుడి గా సేవలను అందించారు. న్యాయవాదుల సంక్షేమం కోసం అయన ఎంతో కృాఎషి చేశారనీ ,అనేకమంది జూనియర్ న్యాయవాదులను సుశిక్షితులైన న్యాయవాదులు గా తీర్చి దిద్దారు. పలువురు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు దేశ్ముఖ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సహచర న్యాయవాదులు మాట్లాడుతూ దేశ్ముక్ న్యాయవాదుల సంక్షేమం కోసం, కక్షి దారులకు న్యాయం అందించేందుకు ఎంతో కృాఎషి చేశారని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ వర్ధన్ రెడ్డి ,కార్యదర్శి శ్రీనాథ్ , కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ తిరుపతి వర్మ , మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, మాజీ ఉపాధ్యక్షుడు గంప వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృా ఎశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ మమతా నగర్ లోని ఓ మార్బుల్ షాప్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న చరణ్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే ఉంటున్నారు. చరణ్ సింగ్ భార్య గుడి దేవి పతుల్లా గూడలోని బట్టల షాప్ లో పనిచేస్తుండగా, ఇప్పుడు పని లేకపోవడంతో ఇంటివద్దె ఉంటుంది. కాగా, తనకు డబ్బులు వచ్చేది ఉందని ఫతుల్లా గూడకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళింది. మధ్యాహ్నం వరకు కూడా రాకపోవడం, ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో భర్త చరణ్ సింగ్ చుట్టుపక్కల ఆరా తీయగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రోడ్డు వెడల్పు చర్యలు చేపట్టాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ కామినేని– బిగ్ బజార్ వయా మనసురాబాద్ చౌరస్తా నుండి సహారా– స్టు్మ రోడ్డు వరకు రోజురోజుకీ ట్రాఫిక్ జామ్ పెరుగుతుందని, ఈ రోడ్డు వెడల్పు చర్యలు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ చెప్పుల నరసింహారెడ్డి శనివారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి దృాఎష్టికి తీసుకెళ్లారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఏమంత కేశవపాటి ప్రత్యేకత ప్రధాన జంక్షన్ లో రోడ్డు అభివృాఎద్ధి పనులు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే రోడ్డు పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృా ఎషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ ఈఈ రమేష్ బాబు, డి ఈ కనకయ్య, ఏ ఈ స్వప్న, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.లక్ష్మణమూర్తి ఇకలేరు...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ప్రొ.లక్ష్మణమూర్తి కాకతీయ విశ్వవిద్యాలయంలో సేవలు అందించారు. ఇంగ్లీషు డిపార్ట్‌మెంట్ హెడ్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత కొంత కాలంగా లక్ష్మణమూర్తి తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. శనివారం లక్ష్మణమూర్తి తుదిశ్వాస విడిచిన్నట్లు లక్ష్మణమూర్తి శిష్యుడు కాకతీయ విశ్వవిద్యాలయం లో పనిచేసిన ప్రొ. దామోదరాచారి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. లక్ష్మణమూర్తి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రొ.దామోదరాచారి విచారం వ్యక్తం చేసారు. మార్చి 23 ఆదివారం ఉదయం ఎర్రగడ్డలోని వాసవి బృందావన్ అపార్ట్‌మెంట్‌లో ప్రొ.లక్ష్మణమూర్తి భౌతిక కాయాన్ని సంద ర్శకుల దర్శనార్థం ఉంచుతున్నట్లు ప్రొ.లక్ష్మణమూర్తి కుటుంబసభ్యులు తెలిపారని దామోదరాచారి పేర్కొన్నారు. ప్రొ.లక్ష్మణమూర్తి అకాల మరణానికి దామోదరాచారి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని తెలిపారు.

## నూతన దంపతులకు 'మైనంపల్లి' ఆశీర్వాదం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు వెళ్ళి శనివారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధి లోని జె జె నగర్ కు చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకుడు ధర్మేష్ యాదవ్ నివాసా నికి వచ్చారు. ఇటీవలే వివాహం చేసుకున్న ఆయన కుమారుడు, కోడలును మైనంపల్లి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...వీరి వివాహ సమయంలో తాను నగరంలో లేకపోవడంతో హాజరు కాలేక పోయానన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించడానికి వీరింటికి వచ్చానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయ కులు పిట్టల నాగరాజు, వినోద్ యాదవ్, బాబు, సత్యనారాయణ, బాలరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు



### మంచినీటిపైపు లైను పనులు ప్రారంభం

గాంధీనగర్ డివిజన్‌లోని అరుధంతి నగర్‌లో మంచినీటిపైపు లైను పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. అన్ని పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తో పాటు బీజేపీ నేతలు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## రోడ్డు యాక్సిడెంట్‌లో డీసీపీ మృతి








హయత్ నగర్, మేజర్ న్యూస్: మార్నింగ్ వాక్ కోసం రోడ్డు దాడుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అడిషనల్ డీసీపీ మృాఎతిచెందిన ఘటన హయత్ నగర్ శివారులోని లక్ష్మారెడ్డిపాలెం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మారెడ్డిపాలెంలోని మైత్రీ కుటీర్లో నివాసం ఉంటున్న అడిషనల్ డీసీపీ నందీశ్వర బాబ్జీ (58) శనివారం ఉదయం వాకింగ్ వెళ్లడానికి విజయవాడ జాతీయ రహదారి దాటుతుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూజివీడు డిపోకు ఆర్టీసీ బస్సు (ఏపీ39 వీఏ 9563) ఆయనను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృాఎతిచెందారు. కాగా, మూడు రోజుల కిందటే బాబ్జీకి ఏసీపీ నుంచి అడిషనల్ డీసీపీగా ప్రమోషన్ వచ్చింది. ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ లో కంట్రోల్ రూమ్ లో వర్క్ చేస్తున్నారు. మరో 3 రోజుల్లో బాబ్జీ డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చెయ్యాల్సి ఉండగా, యాక్సిడెంట్లో ఆయన మృా ఎతిచెందడంతో విషాదం చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, లక్ష్మారెడ్డిపాలెం వద్ద ఫ్లైఓవర్ దగ్గర ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఇటీవల సూర్య పత్రికలో కథనం కూడా ప్రచురితమైంది. ఐనా అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీట్ల సంఖ్యను తగ్గిస్తే అంగీకరించేది లేదు

### –టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:డీలిమిటేషన్ పేరిట దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లను తగ్గిస్తే అంగీకరించేది లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ చెన్నైలో శనివారం జరిగిన సంయుక్త కార్యాచరణ సంఘం తొలి సమావేశంలో తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఒడిశా, పంజాబ్, కర్ణాటక, దిల్లీకి చెందిన 20 పార్టీలు పాల్గొన్నాయన్నారు. సమస్యను చట్టపరంగా పరిష్కరించాలని, సీట్ల సంఖ్యను తగ్గించడానికి అంగీకరించొద్దని ఆయా పార్టీలు తీర్మానించాయని వెల్లడించారు. సీట్లను తగ్గిస్తే కేంద్రం నుంచి కేటాయించే వనరులు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇందిరా గాంధీ, వాజ్ పేయిలు అనుసరించిన విధానాన్నే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అనుసరించాలని స్పష్టం చేశారు. అప్పుడే దక్షిణాది రాష్ట్రాలపై భారం ఉండదన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజావ్యతిరేకత తప్పదని హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ మంత్రి



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులోని డీఎస్ఎం కాలనీలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. శనివారం జరిగిన ఈ విందులో ముస్లింలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని ముస్లింలు ఎంతో పవిత్రంగా జరువుకుంటారన్నారు. ఇఫ్తార్ విందులో ప్రజల మధ్య ఐక్యతను చాటుతాయని అభిప్రాయపడ్డారు. మతసామరస్యం ఎల్లవేళలా ఫరిడవిల్లాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో రహీం, ఖలీల్, జమీర్, నోమన్, అబ్రార్, ఫాజిల్ తదితరులున్నారు.

# నీరు మానవాళికి దేవుడిచ్చిన వరం

## – పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి, బి నాగేశ్వరరావు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : 'లోటస్ ల్యాప్ స్కూల్లో నీటి దినోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. అతిథిగా – 'హాజరైన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్ మెంట్ ప్రాజెక్టు, అధికారి బి. నాగేశ్వర్ రావు, విద్యా, పర్యావరణ వేత్త డాక్టర్ కోమటిరెడ్డి – 'ఈపీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వాహిచారు. భూమి, నీరు, ఆకాశం, అగ్ని, గాలి తదితర పంచ భూతాల వల్లనే మనిషి తోపాటు, సమస్త జీవ జాతులు మనుగడ సాగిస్తున్నా యని, ప్రకృఎతి వనరుల్లో కీలకమైన నీటిని వ్యక్తిగా, సమిష్టిగా సమరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ విభాగం ప్రాజెక్ట్. అధికారి బి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్– లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం ఈపీడీసీ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథిగా కార్యక్రమ నిర్వాహక సంస్థ అయిన ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య గౌరవ అతిథిగా విచ్చేయగా కార్యక్రమ నిర్వహణ స్కూల్ ఉప ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ, నేడు నీరు అనేక రకాలుగా కాలుష్యాలకు గురవుతుందన్నారు. తన అద్భుత శక్తితో మనిషిని వ్యవస్తను పరిశుద్ధం చేసే నీరు మానవ ఉదాసీనత కారణంగా నిరూపయోగంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మితంగా వాడుకొని తరాల అవసరాలకు అందించాల్సిన నీరు సరైన నిర్వహణ లేక సముద్రాల పాలవుతుందన్నారు. మంచు కొండలు కాపాడుకోవాలనే ఈ ఏడాది లక్ష్యం సాకారం కోసం అందరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృఎషి చేయాలని పిలువునిచ్చారు. పర్యావరణ సమతుల్యత లోపం కారణంగా ఇలాంటి సమస్యలు, విపత్తులు ఎదురావుతాయని, అందుకే బాల్యం నుంచే పిల్లలకు పర్యావరణ పరిరక్షణ లో చేసే భాగస్వామ్యం అద్భుత ఫలితాలు అందివస్తాయన్నారు. గత రెండు దశాబ్దాలుగా లోటస్ ల్యాప్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృఎషి అభినందనీయమన్నారు. అంతకుముందు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తన ప్రసంగంలో. ... మానవ అవసరాల్లో అత్యంత కీలకం నీరే అన్నారు. ప్రభుత్వాలు మొక్కుబడిగా కాకుండా ఒక యజ్ఞంలా నీటి వనరుల బలోపేతానికి ఇంకుడుగుంటలు ప్రతి ఒక్కరు తవ్వేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2023 లో దుబాయ్ కాప్ 28 సదస్సుకు హాజరైన సందర్భంగా అంతర్జాతీయ సమాజాన్ని పర్యావరణ పరిరక్షణలో భారత్ వైఫల్యాన్ని ఎత్తి చూపడాన్ని గుర్తు చేశారు. 2028 మన దేశం అదే కాప్ 33 సదస్సుకు ఆతిథ్యం ఇస్తోందని, అప్పటికి మనదేశం పర్యావరణ పరిరక్షణ, సమతుల్యతలో అగ్రపదంలో ఉండేలా కృఎషి చేయాలని విద్యార్థులకు పిలువునిచ్చారు. వేసవి మొదలు కాకముందే నీటి కష్టాలు మొదలయ్యాయని, వీటిని ఒక పాఠంలా తీసుకొని నీటి రక్షణకు నడుం భిగించాలని కోరారు. అన్నం లేకున్నా కొన్ని రోజులు బతకొచ్చని, కానీ నీరు లేకుండా బతకలేమని, అలాంటి నీరు యంత్రాలతో తయారు చేయలేమని, కేవలం నిర్వహణ తోనే సాధ్యమని పేర్కొన్నారు. నీటి రక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులకు పిలువునిచ్చారు. కాగా కార్యక్రమానికి విద్యార్థులు అద్భుత నీటి దినోత్సవ చిత్రాలు గీసి హాజరుకావడంపై అతిథులు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేవ్ వాటర్, సేవ్ ఎన్విరాన్మెంట్ నినాదాలు మిన్నంటాయి.

## 12 కొత్త షోరూంలను ప్రారంభించిన మాలబార్ సంస్థ

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా స్థానం సంపాదించి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన విస్తరణలో భాగంగా మార్చి2025లో భారత్ లో మరో 12 కొత్త షోరూమ్ లను ప్రారంభించనుందని గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ ఉనికిని విస్తరించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు నాణ్యతతో కూడిన , పారదర్శక వ్యాపార పద్ధతులను అందించాలనే లక్ష్యంతో తమ విస్తరణ ప్రణాళిక కొనసాగుతుందన్నారు. నైతిక వ్యాపార పద్ధతులు ,బాధ్యతాయుతమైన సోర్సింగ్ వంటి కీలకమైన విలువలతో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. మేము ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆభరణాల వ్యాపార సంస్థగా ఎదగడానికి కృఎషి చేస్తున్నామని తెలిపారు. ప్రముఖ నటుడు మలబార్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించడంతో వినియోగదారుల విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు. మలబార్ ప్రామిసెస్ ద్వారా వినియోగదారుల విశ్వాసం చూరగొనడంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ గా నిలిచామన్నారు. ముంబైలోని పన్వెల్ , పూణేలోని సింహగడ్ రోడ్, ఒడిశాలోని బ్రహ్మపూర్, సౌభాగ్యనగర్, జార్ఖండ్ లోని ధన్ బాద్, కర్ణాటకలోని హోస్పేట్, నాగర్ భావి , చిత్రదుర్గ ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల, అమలాపురం, మచిలీపట్నం, ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాసి ప్రాంతాల్లో కొత్త షోరూమ్ లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కొత్త విస్తరణలో రూ.600 కోట్లు పెట్టుబడిగా పెట్టడంతో పాటు 406మంది ఉద్యోగులను నియమించుకోవడం జరిగిందని వివరించారు.

## ది జింజర్ గార్లిక్ పోటాటో మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఉస్మాన్‌గంజ్‌లో ది జింజర్ గార్లిక్ పోటాటో మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.నరేందర్ గుప్తా,కార్యదర్శి జి. సురేష్ జార్జ్,కోశాధికారి డి. శశికాంత్‌ల నేతృత్వంలో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ విందు కార్యక్రమంలో సుమారు 500 మంది ముస్లీం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలుచేసి,అనంతరం ఉపవాస దీక్షను ఖర్జూర పండుతో విరమింపజేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మతసామరస్యానికి మారుపేరుగా మర్చంట్ అసోసియేషన్ వర్ధిల్లుతుందని అసోసియేషన్ నేతలు తెలిపారు.

## భారత్–అమెరికా వాణిజ్య సంబంధాల బలోపేతానికి గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2025

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: బంజారాహిల్స్ లీలా హోటల్లో యూఎస్జీసీఐ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2025 ఘనంగా నిర్వహించబడింది. సామాజిక పెట్టుబడులు, ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారా అంతర్జాతీయ వృఎద్ధిని సాధించడమే ఈ సమావేశ ఉద్దేశం. వ్యాపార వృఎద్ధికి, కొత్త పెట్టుబడులకు దారితీసే విధంగా పలువురు నిపుణులు ఈ సమ్మిట్లో పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు డాక్టర్ మార్క్ బర్న్స్ ఈ సదస్సులో యూఎస్జీసీఐ ఇండియా చాప్టర్ను ప్రారంభించారు. భారత్–అమెరికా వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఇది వ్యూహాత్మక ముందడుగు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవకాశాలను విస్తరించేందుకు, పెట్టుబడిదారులకు కొత్త మార్గాలను సృఎష్టించేందుకు ఈ చాప్టర్ ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.యూఎస్జీసీఐ ఇండియా చాప్టర్ వ్యవస్థాపకుడు డాక్టర్ సోలమన్ గట్టు మాట్లాడుతూ, సుస్థిరమైన ప్రపంచ వాణిజ్యం కోసం బాధ్యతాయుతమైన పెట్టుబడులు అవసరమని తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యంలో సాంకేతికత, ఇన్నోవేషన్, పెట్టుబడుల ప్రాధాన్యత గురించి నిపుణులు తమ అభిప్రా యాలు వ్యక్తం చేశారు. ఈ సదస్సు లో గ్లోరియా సుహాసిని, డాక్టర్ శ్రీనివాస రావు పులిజాల, పద్మశ్రీ బీవీఆర్ మోహన్ రెడ్డి, డాక్టర్ జె.ఎ. చౌదరి, దీపక్ ఖురానా వంటి ప్రముఖ పారిశ్రా మికవేత్తలు పాల్గొన్నారు.



ప్రపంచ వ్యాపార వృఎద్ధికి, పెట్టుబడిదారుల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు ఈ సమ్మిట్ ప్రాధాన్యత సాధించింది.

## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వ ర్క్ షాప్‌ను ప్రారంభించిన వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్. సుబ్బారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్‌లోని హోటల్ తాజ్ వివంటాలో శనివారం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కన్సులేటీవ్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్. సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ వర్క్ షాప్‌కు తెలంగాణ రాష్ట్రంనుంచి 40 మంది కళాశాల ప్రిన్సిపాళ్లు,వైస్ ప్రిన్సిపాళ్లు,33 ఆటోనమస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలనుంచి విచ్చేశారు.ఈ వర్క్ షాప్‌లో డిగ్రీ కళాశాలలో చేరుతున్న విద్యార్థులు ఏఏ కోర్సును తీసుకుంటే,విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందో తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వై.ఐ.ఎస్.యు. ఓఎస్.డి. ఇన్‌ఛార్జీ రిజిస్ట్రార్ చమన్ మెహతా,అకాడమి గైడన్స్ ఆఫీసర్ డా. బాల భాస్కర్,సి.సి.ఈ జాయింట్ డైరెక్టర్లు ప్రొ.యాదగిరి, ప్రొ.రాజేంద్ర సింగ్ తదితరులు పాల్గొని తగిన అవగాహన కల్పించారు.

# హైదరాబాద్ విద్యార్థికి ప్రఖ్యాత గణిత అవార్డు

## ప్రపంచ వేగవంతమైన మానవ కాలిక్యులేటర్ ఆధ్వర్యంలో పోటీ

## రెండు రౌండ్ల జాతీయ అర్థమెటిక్ ఛాంపియన్‌షిప్ పాల్గొన్న 6వేల మంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచ వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అరిథమెటిక్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు పాల్గనగా, కేవలం 300 మంది మాత్రమే తుది రౌండుకు చేరుకున్నారు. ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ, తుది ఫలితాలు వెల్లడించినప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. బాగానే చేశాననుకున్నాను గానీ, ఛాంపియన్ అవుతానని అనుకోలేదు. భాన్జు ప్లే యాప్‌తో నేను రోజూ ప్రాక్టీసు చేసేవాడిని. ప్రతి సెషన్ రికార్డింగులను సమీక్షించుకునేవాడిని. ఈ పోటీ వల్ల లెక్కల విషయంలో నా ఆత్మవిశ్వాసం రెట్టింపైంది అని చెప్పాడు. రెండో రౌండులో పోటీ చాలా కష్టంగా ఉన్నా అది తనకు చాలా నచ్చిందని, ప్రతి ప్రశ్నకూ కేవలం 30 సెకండ్లలోనే సమాధానాలు ఇవ్వాలని తెలిపాడు. ఈ సందర్భంగా తమ కుమారుడి విజయం పట్ల రాకేష్ తల్లి డాక్టర్ రాధిక మాట్లాడుతూ, మా అబ్బాయికి ఛాంపియన్‌షిప్ వచ్చిందని తెలిసి ఎంతో సంతోషంగా అనిపించింది. ఇంత కచ్చితమైన ప్లానింగ్‌తో పోటీ నిర్వహించినందుకు భాన్జుకు ధన్యవాదాలు. మొత్తం పోటీ అంతా చాలా ప్రశాంతంగా సాగిపోయింది అన్నారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా పేరొందిన నీలకంఠ భాను స్థాపించిన అంతర్జాతీయ గణిత సంస్థ భాన్జు. ఈ పోటీ చాలా థ్రిల్లింగ్‌గా జరిగింది. విద్యార్థులు పోటాపోటీగా పాల్గొని, 18వేల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తుది రౌండులోనే 45వేల సమాధానాలు సరిగ్గా రాసినట్లు తేలింది. లెక్కల విషయంలో పిల్లల ఆత్మవిశ్వాసం పెరగడానికి, వాళ్లు లెక్కలను నాలుగురెట్ల వేగంతో చేయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయి. నీలకంఠ భాను 2020లో మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. ఈ పోటీ గురించి ఆయన మాట్లాడుతూ ఎవరూ ఛాంపియ న్లుగా పుట్టరు. గంటలకొద్దీ ప్రాక్టీసుతోనే వారు తయారవుతారు. మా జాతీయ అరిథమెటిక్ ఛాంపియన్‌షిప్ ఫైనలిస్టులూ అలాగే చేశారు. చాలా చిన్నవయసులో ఉన్న ఈ పోటీదారులంతా అథ్లెట్లకు ఏమాత్రం తీసిపోరు. దేశవ్యాప్తంగా వచ్చిన వీరంతా 45వేలకు పైగా లెక్కలు చేశారు. పోటీని వారం పాటు నిర్వహించాలని అనుకున్నా ఈ పిల్లలు నిమిషాల్లోనే అంతా పూర్తిచేశారు. ప్రతి గ్రేడు నుంచి వంద మంది విద్యార్థులైతే కేవలం మిల్లీ సెకండ్లలోనే చేశారు. ఈ ఛాంపియన్‌షిప్ సాయంతో మేం వారి ఆత్మవిశ్వాసాన్ని మునుపెన్నడూ లేనంత స్థాయికి తీసుకెళ్లగలిగాం అని చెప్పారు.

## రెక్టల్ క్యాన్సర్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన
# బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రికీ చెందిన రేడియేషన్ ఆంకాలజీ విభాగం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రెక్టల్ క్యాన్సర్ అంటే పెద్ద పేగు చివరి భాగంలో ఉండే రెక్టం కు ఏర్పడే క్యాన్సర్. ఈ క్యాన్సర్ కు సంబంధించిన ఆధునిక చికిత్స పద్దతులపై బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లోని రేడియేషన్ ఆంకాలజీ విభాగం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నేడు నిర్వహించింది. హాస్పిటల్ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో రెక్టల్ క్యాన్సర్ కు సంబంధించిన అంశాలతో పాటూ ఈ క్యాన్సర్ చికిత్సకై ఇటీవల అందుబాటులోనికి వచ్చిన టి యన్ టి వైద్యులు అవగాహన కలిపించారు. ముందుగా సాంప్రదాయ జ్యోతి ప్రజ్వళన తో ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి సి.ఈ. వో డా. కె కృాఎష్ణయ్య, వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కృాఎష్ణయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరములుగా హాస్పిటల్ ఆర్జించిన విజ్ఞాన సంపదను ఇతరులతో పంచుకోవడమనే కార్యక్రమాన్ని ఆసుపత్రి నిరంతరాయంగా కొనసాగిస్తోందని తెలిపారు. తద్వారా క్యాన్సర్ కు సంబంధించిన అంశాలపై వైద్యులకు అవగాహన కలిపించడమే కాకుండా త్వరితగతిన వ్యాధిని మొదట్లోనే గుర్తించే సామర్థ్యాన్ని వైద్యులు కలిగి ఉంటారని అన్నారు. ఇలా వ్యాధి వచ్చిన వెంటనే గుర్తించగలిగితే క్యాన్సర్ ను పూర్తిగా నయం చేసి రోగి ప్రాణాలను కాపాడడమే కాకుంగా దీర్ఘకాలం సాధారణ జీవనాన్ని గడిపేలా చేయవచ్చుని వివరించారు. అనంతరం శిక్షణా కార్యక్రమ విశేషాలను డా. జి దిలీప్ కుమార్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం హెచ్. వో.డి వివరిస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక టి యన్ టి థెరపీ లాంటి చికిత్సా పద్దతుల కారణంగా వ్యాధి ముదిరినప్పటికీ జీవన కాలాన్ని పొడిగించడానికి కొంత మేర సాధ్యమవుతుందని చెప్పారు. ఆధునిక కీమో రేడియేషన్ థెరపీలు ఎన్నో రకాల క్యాన్సర్లతో పోరాడడానికి దోహదపడుతున్నాయని ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా హాజరువుతున్న వారు వీటిపై అవగాహన కలిపించుకోవాలని సూచించారు. తదుపరి కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ వైద్యులు డా హీనా కౌశర్, డా అరవింద్, డా మాధురి, డా కృాఎష్ణ మోహన్ మరియు డా. రంజిత్ లు వివిధ అంశాలపై ప్రసంగించారు. చివరగా హాస్పిటల్ వైద్య బృాఎందం నిర్వహించిన ప్యానల్ డిస్కషన్ లో కార్యక్రమానికి హాజరైన వారు అడిగిన పలు ప్రశ్నలకు, లేవనెత్తిన సందేహాలకు నిపుణులైన రేడియేషన్ అంకాలజీ వైద్యులు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమాలలో డా కె కృాఎష్ణయ్య,, ; డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్, డా. జి. దిలీప్ కుమార్, లతో పాటూ హాస్పిటల్ వైద్యులు మరియు తెలంగాణా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళా కార్పొరేటర్‌ను అవమానించిన సుధీర్ రెడ్డికి ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదు- బెల్లయ్య నాయక్

- మహిళల పట్ల ఇంత చులకన భావనా?
- మా బిడ్డను అవమానించావ్
- ఇక నీకు రాజకీయ సమాధే



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : అహంకారంతో గిరిజన మహిళా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్రంగా అవమానించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశారు. బానోతు సుజాత నాయక్ నివాసానికి వచ్చిన బెల్లయ్య నాయక్ ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం పై ప్రమాణం చేసిన సుధీర్ రెడ్డి మహిళల పట్ల ఇంత చులకన భావంతో, వివక్షపూరితంగా మాట్లాడడం దుర్మార్గమన్నారు. మహిళల పట్ల గౌరవం, సమాన భావన సుధీర్ రెడ్డికి లేదని, గిరిజన మహిళ అంటే ఇంత చులకన భావమా ? అని ప్రశ్నించారు. నీవు చాలా తప్పు చేశావు.. ప్రజాప్రతినిధిగా ప్రజా జీవితాలను మార్చాల్సిన నీవు ఇంత నీచంగా మాట్లాడావు. నీకు నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాల"ని డిమాండ్ చేశారు. మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా వెంటనే క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి.. ఆ విలువలను పాటించని వ్యక్తి సుధీర్ రెడ్డి అని, ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదన్నారు. ఇక ఊరుకునే ప్రసక్తే లేదని.. సుధీర్ రెడ్డిని రాజకీయంగా సమాధి చేయడం గ్యారంటీ. ఏ రాజకీయ పదవికి అర్హుడు కాకుండా చేస్తాం. నా జాతి బిడ్డను అవమానించావు. దీన్ని మేము భరించడం లేదు. నువ్వు మాట్లాడిన విషయాలపై మీ భార్యని, తల్లిని అడుగు. మహిళల గొప్పతనం గౌరవం ఏంటో కనీసం వారి నుంచైనా తెలుసుకో అని బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు. కుల దురహంకారంతోటే సుధీర్ రెడ్డి మాట్లాడారని విమర్శించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను తీసుకుంటుందన్నారు. త్వరలోనే నేషనల్ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలోనే రాహుల్ గాంధీ సమాజంలో అసమానతలు, అణచివేత, అవమానాలు, అన్యాయాలను నివారించేందుకు కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నారని వివరించారు. సుజాత నాయక్ కి జరిగిన అవమానంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి , టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృాఎష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. వారు కూడా ఈ విషయంపై సీరియస్ గా ఉన్నారన్నారు. సుజాత నాయక్ కి న్యాయం జరిగేంతవరకు సుధీర్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డా సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు దేరంగుల కృాఎష్ణ, గౌని నరసింహా గౌడ్, రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దుర్గారెడ్డి, మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, అనసూయ, లతా గౌడ్, కవిత, భాను, మణి శ్రీ, జంగయ్య యాదవ్, తోకటి కిరణ్, సీతారాం, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్చునా ఉద్యోగులతో రజతోత్సవాన్ని జరుపుకున్న కెఎల్ఎం ఆక్సివా ఫిన్వెస్ట్



హైదరాబాద్, మేజర్ న్యూస్,: ప్రముఖ ఎన్బిఎఫ్ సి రూ. 2000 కోట్లకు పైగా విలువ కలిగిన కెఎల్ఎం ఆక్సివా ఫిన్వెస్ట్, తమ రజతోత్సవాన్ని హైదరాబాద్ హైటెక్ సిటీలోని హోటల్ లెమన్ ట్రీలో సోమవారం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఫార్చునా ఉద్యోగుల కోసం 25 వ ఉద్యోగుల సదస్సును జరుపుకుంది. దాదాపు1000 కంటే ఎక్కువ శాఖలతో భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న ,లేడీ సూపర్స్టార్ నయనతారను బ్రాండ్ అంబాసిడర్గా కలిగి ఉన్న ఈ కంపెనీ, ఈ తరహా మైలురాయి కార్యక్రమాల ద్వారా తమ లక్ష్యం,విలువలను బలోపేతం చేస్తూనే ఉంది. ఫార్చునా 25 వ ఉద్యోగుల సదస్సును కెఎల్ఎం ఆక్సివా ఫిన్వెస్ట్ చైర్మన్ , మాజీ భారత దౌత్యవేత్త టీ.పి. శ్రీనివాసన్ ఐఎఫ్ఎస్ (రిటైర్డ్)ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఈఓ మనోజ్ రవి అధ్యక్షత వహించారు. ప్రతిష్టాత్మక మైలురాయిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహారాష్ట్ర నుండి ఉద్యోగులను ఒకచోట చేర్చింది. ఏడాది పొడవునా జరిగే ఈ రజతోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ సదస్సు, కంపెనీ యొక్క అద్భుతమైన ప్రయాణం గురించి ఆలోచించడానికి, భవిష్యత్తు వృాఎద్ధికి వ్యూహరచన చేయడానికి ఉద్యోగులకు వీలు కల్పించింది. జోనల్ మేనేజర్ బత్రా నాగేంద్ర రీజనల్ హెడ్స్ కంపెనీ విజయాలు , ప్రతిష్టాత్మక లక్ష్యాలపై తమ భావాలను పంచుకున్నారు, కంపెనీ నిరంతర విజయంలో సమగ్ర పాత్ర పోషించేలా ఉద్యోగుల ను ప్రేరేపించారు. సీఈఓ మనోజ్ రవి 2025 కోసం కంపెనీ యొక్క వ్యూహాత్మక రోడ్మ్యాపు్న వివరించారు, ఆవిష్కరణ, డిజిటల్ పరివర్తన స్థిరమైన వృాఎద్ధిని గురించి నొక్కి చెప్పారు. వృాఎత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి టీమ్ స్ఫూర్తిని ప్రేరణాత్మక శిక్షణా కార్యక్రమం కూడా జరిగింది. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల ను వారి అచంచలమైన అంకితభావం , సహకారాలకు గానూ సత్కరించారు, ఇది ఉద్యోగుల సాధికారతకు కంపెనీ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న కెఎల్ఎం ఆక్సివా ఫిన్వెస్ట్ , తమ విజయ వారసత్వం , రాబోయే సంవత్సరాల్లో దాని ఐపిఓ కోసం ప్రణాళికలతో, శక్తివంతమైన మరియు పరివర్తనాత్మక భవిష్యత్తుకు సిద్ధంగా ఉంది. ఫార్చునా 25వ ఉద్యోగుల సదస్సు దాని సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది డిసెంబర్ 2025లో దాని ప్రతిష్టాత్మకమైన 2030 రోడ్మ్యాపు్న ఆవిష్కరించడంతో ముగుస్తుంది, ఇది కంపెనీ నిరంతర విస్తరణ విజయానికి వేదికగా నిలువనుంది.

# ప్రాథమిక అంశాలపై పట్టు ప్రగతికి మెట్టు,

## నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో స్పష్టీకరించిన శిక్షకుడు భరత్ భూసల్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఏదైనా కొత్త అంశాలను నేర్చుకునేటప్పుడు, దాని ప్రాథమిక అంశాలపై పట్టు సాధిస్తే, అది దానిపై లోతైన అవగాహనను పెంచి ప్రగతికి బాటలు వేస్తుందని గీతంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థి, జైశ్రీరామ్. ఐవోలో టెక్ లీడ్ భరత్ భూసల్ అభిప్రాయపడ్డారు. గీతం, హైదరాబాదులోని శిక్షణ, సామర్థ్య అభివృాఎద్ధి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ గందగోళం ఆరంభం: స్టార్టప్ లు, బృాఎందాలను నడిపించడం, అమలు చేయడం అనే అంశంపై శనివారం ఆయన నైపుణ్యాభివృాఎద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేపాల్ కు చెందిన భరత్, తన పరిశ్రమ అనుభవం, అభ్యాస ప్రయాణం నుంచి విలువైన విషయాలను తోటి ఔత్సాహిక విద్యార్థులతో పంచుకున్నారు. సాంకేతికత, స్టార్టప్ ల సంక్లిష్టతలను అధిగమించడంపై కొత్త దృాఎక్పథాన్ని అందించారు. నిరంతరం మారుతున్న సాంకేతిక రంగంలో రాణించాలంటే, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, నిరంతర సాధన, సవాళ్లను ఎదుర్కొంటూ స్థిరంగా ఉండడం యొక్క ప్రాముఖ్యతను భరత్ నొక్కి చెప్పారు. అధునాతన సాంకేతికతలను సమర్థంగా నేర్చుకోవాల్సిన ఆవశ్యతకు వివరిస్తూ, పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా మనమూ మారాలని స్పష్టీకరించారు. నిరంతరం ప్రగతిశీలంగా యోచించే మనస్తత్వాన్ని అలవరచుకోవాలని తోటి విద్యార్థులను ప్రోత్సహించారు. రెండు రోజులలో, నాలుగు గంటల పాటు సాగిన ఈ శిక్షణలో, సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ లైఫ్ సైకిల్ (ఎస్ డీఎల్ సీ), గిట్-గిట్ హబ్, నిరంతర ఇంటిగ్రేషన్ (సీఐ), నిరంతర విస్తరణ (సీడీ) వంటి కీలకమైన పరిశ్రమ అంశాలను భరత్ వివరించారు . ఏడబ్ల్యూఎస్ వినియోగం, ఈసీ2 క్లౌడ్ సేవలను మెరుగుపరచడం, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని అన్వేషించడం వంటి అధునాతన భావలను



విద్యార్థులకు పరిచయం చేశారు. అలాగే ఓ స్టార్టప్ ను ఎలా ప్రారంభించాలో ఆచరణాత్మకంగా వివరించారు. వ్యూహాత్మక అమలుతో సాంకేతిక నైపుణ్యాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను భరత్ వివరించారు. జీవితంలో అత్యుత్తమంగా రాణించాలంటే, తరగతిలో చెప్పే బోధనకే పరిమితం కాకూడదని, మన ఆసక్తికి తగ్గ అంశాన్ని ఎంచుకుని, స్థిరంగా, అంకితభావంతో సాధన చేస్తే విజయాన్ని అందుకోగలమని భరత్ పేర్కొన్నారు. సహచర విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టకున్నారు. తమ సహ విద్యార్థి అనుభవాలను తెలుసుకోవడానికి ఇతర ఔత్సాహిక విద్యార్థులు ఉత్సుకతను ప్రదర్శించారు. ఈ నైపుణ్యాభివృాఎద్ధి శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి వర్చువల్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానానికి తగ్గట్టు తమ విద్యార్థులను సన్నద్ధం చేయడంలో గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందనడంలో అతిశయోక్తి లేదు.

# అభినందన



రాంనగర్ రామాలయంలో ధర్మకర్తల ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొని కొత్త కమిటీని అభినందించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**